క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు కల్చరల్ : గాజులపల్లె పెద్ద సుబ్బయ్య, పెద్దసుబ్బమ్మ సేవా సంస్థ ఆధ్వ ర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్‌ను రాయలసీమ ఫర్నిచర్స్‌లో శుక్రవారం రచ యిత జింకా సుబ్రహ్మణ్యం ఆవిష్కరించారు. నూతన సంవత్సరం అందరికీ శుభాలు తేవాలని సంస్థ అధ్యక్షుడు గాజులపల్లె రామ చంద్రుడు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గాజులపల్లె శ్రీధర్, విశ్రాంత ఉద్యోగులు గురప్ప, ప్రసాద్, గోవిందరాజులు, అబ్దుల్ రహమాన్, నరసింహులు తదితరులు పాల్గొ న్నారు.

నేడు గీతాజయంతి వేడుకలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక తిమ్మయ్యకాల నీలోని గోల్డెన్ పార్కులో శనివారం సాయం త్రం 5 గంటలకు స్వామినీ శివదర్శనానంద మాతాజీ ఆధ్వర్యంలో గీతాజయంతి వేడుక లను నిర్వహించనున్నట్లు రవీంద్రహైస్కూల్ కరస్పాండెంట్ పల్లేటి ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకట నలో తెలిపారు. మాతాజీ ఆధ్యాత్మిక ప్రవచ నాలు, జ్ఞానకర్మ సన్యాసయోగం సామూహికం గా పఠనం, భగవద్గీత పఠన పోటీల్లో గెలుపొం దిన విద్యార్థులకు బహుమతుల ప్రదానో త్సవం ఉంటుందన్నారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఇంధన పొదుపుపై అవగాహన

ప్రొద్దుటూరు కల్చరల్ : మైదుకూరు రోడ్డులోని యమహా షోరూంలో శుక్రవారం జాతీయ ఇం ధన పొదుపు వారోత్సవాల సందర్భంగా అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఇంధనాన్ని ఏవిధంగా పొదుపు చేయాలో మేనేజర్ శ్రీనివాసులు వివరించారు. మైలేజ్ టెస్ట్, రైడ్ టెస్ట్ నిర్వహించి గెలుపొం దిన వాహనదారులకు ప్రథమ, ద్వితీయ, తృ తీయ బహుమతులు అందించారు. ఈ కార్యక్ర మంలో సిబ్బంది, బైక్ రైడర్లను పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి



సమావేశంలో మాట్లాడుతున్న రమణారెడ్డి

పోరుమామిళ్ల : సమగ్రశిక్ష ఉద్యోగుల సమ స్యలు ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక ఎస్టీయూ రీజనల్ కార్యా లయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ విద్యారంగ అభివృ ద్ధికి విశేష కృషి చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతు న్నారని, వారిని ఆదుకోవాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు అర్హులైనవారిని క్రమబద్ధీకరించి, కనీస వేతనం అమలు చేయాలన్నారు. సమావే శంలో ఎస్టీయు జిల్లా, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

మడూరులో బస్సు యాత్ర

చాపాడు : మండలంలోని మడూరు గ్రామంలో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప్ బస్సు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ నియోజ కవర్గ ఇన్‌చార్జి సుబ్బరాయుడు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకా లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. బీజేపీ మండల అధ్య క్షులు చంద్రశేఖర్‌రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మతాన్ని గౌరవించాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి

చాపాడు : ప్రతి మతాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని..అన్ని మతాల సారాంశం ఒక్క టేనని సీబీఐటీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీని వాసులు తెలిపారు. మండలంలో పల్లవోలు వద్ద ఉన్న సీబీఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెబ్ సిరీస్ పోస్టర్ ఆవిష్కరణ



దయ్యం బాబాయ్ వెబ్ సిరీస్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీరాములపే టలోని తన కార్యాలయంలో శుక్రవారం ఎమ్మె ల్సీ రమేష్‌యాదవ్ దయ్యం బాబాయ్ వెబ్ సిరీస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ దయ్యం బాబా య్ సినిమాను కామిడీ హర్రర్‌గా రూపొందిం చారన్నారు. ఈ సినిమా నవ్వులను పంచుతుం దని తెలిపారు. ఈ వెబ్ సిరీస్ ఖలందర్ దర్శక త్వంలో రూపొందిందన్నారు. ఈ కార్యక్రమం లో రవి ఆచారి, సెల్వం సుధాకర్, ముజామిల్, ముస్తాక్ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

కలసపాడు : స్థానిక సెయింట్ ఆంటోనీస్ పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మ్యాథ్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో గణితానికి సంబంధించిన వివిధ ఆకృ తులతో ఆటపాటలను సులభ పద్ధతిలో గణితం నేర్చుకునే టెక్నిక్‌లను ప్రదర్శించారు. అదే విధంగా మ్యాథ్స్ టాలెంట్ టెస్టులు, క్విజ్‌పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలను పాఠశాల కరస్పాండెంట్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అల రించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చిత్తా ప్రభావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బద్వేలులో..

బద్వేలు అర్బన్ : ప్రపంచ గణిత శాస్త్రానికి విశేష సేవ లందించి గణిత శాస్త్రంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని మేధావి శ్రీనివాస రామానుజన్ ఏర్పాచు కున్నట్లు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు జి.వి.సుబ్బారెడ్డి అన్నారు. గణిత దినోత్స వాన్ని పురస్కరించుకుని శుక్రవారం జెడ్పీ హైస్కూ ల్‌లో రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే విద్యార్థులతో గణిత ప్రయోగాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులతో నిర్వహించిన గణిత ప్రయోగాలను జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి పరిశీలించి విద్యా ర్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

సైన్స్ టెక్నాలజీకి మూలం గణితమే

మైదుకూరు : సైన్స్, టెక్నాలజీకి మూలం గణితమేనని శుక్రవారం మైదుకూరులోని జెడ్పీ బాలుర హైస్కూ ల్‌లో రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి (అప్‌కాస్ట్) ఆధ్వ ర్యంలో నిర్వహించిన గణిత దినోత్సవంలో వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత దేశ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల



బద్వేలు అర్బన్: రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



కలసపాడు : సెయింట్ ఆంటోనీస్ పాఠశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థులు



మైదుకూరు: రామానుజన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రిన్సిపాల్



కాశినాయన : బహుమతులు పంపిణీ చేస్తున్న ఎంఈఓలు

వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గురుమూర్తి మాట్లాడుతూ గణి తంలో భారతదేశానికి సుదీర్ఘమైన చరిత్ర ఉంద న్నారు. గణితంలో దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జన్మదినాన్ని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామ న్నారు. కళాశాల గణితం అధ్యాపకుడు శ్రీనివాసుల నాయుడు, పాఠశాల హెచ్ఎం రమాదేవి మాట్లా డారు. విద్యార్థులకు గణితంపై వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి అప్‌కాస్ట్ తర పున బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

ప్రొద్దుటూరు : స్థానిక గోపికృష్ణ సెంట్రల్ స్కూల్‌లో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గణిత ఎగ్జిబిషన్‌లో 83 ప్రాజెక్టులను విద్యార్థులు ప్రద ర్శించారు. కరస్పాండెంట్ కృష్ణ ప్రదీప్‌రెడ్డి, సెక్రటరీ సందీప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రామగంగయ్య ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించారు.

ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక గీతాంజలి హైస్కూ ల్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొం దించిన 175 గణిత నమూనాలను అందరిని ఆకట్టుకు న్నాయి. పాఠశాల కరస్పాండెంట్ శివరామిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి, కరస్పాం డెంట్లు ప్రభాకర్‌రెడ్డి, బాలసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

బహుమతుల పంపిణీ

కాశినాయన : మండలంలోని పిట్టిగుంట ఎంపీపీ పాఠ శాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రమణారెడ్డి ఆధ్వర్యంలో తాలూకా స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. విజేతలకు ఎంఈఓ లు నిర్మల, ఖాదర్‌లు బహుమతులను పంపిణీ చేశా రు. 100 మంది పరీక్షలో పాల్గొనగా పిట్టిగుంట పాఠ శాల విద్యార్థులు మొదటి, మూడవ బహుమతిని గెలుచుకోగా, రెండవ బహుమతిని పోరుమామిళ్ల వెం కటేశ్వర స్కూల్ విద్యార్థి గెలుచుకున్నారు.

మొదలైన క్రిస్మస్ సందడి



ముస్తాబైన కలసపాడులోని పరిశుద్ధ పరిపేతురు పరిపౌలు చర్చి



దుకాణాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన క్రిస్మస్ స్టార్‌లు, ఇతర సామగ్రి

- ప్రార్థనలకు చర్చిలను ముస్తాబు చేస్తున్న సంఘ సభ్యులు
- జోరుగా క్రిస్మస్ సామగ్రి విక్రయాలు

బద్వేలు అర్బన్ : నియోజకవర్గంలోని అన్ని మండ లాల్లో క్రిస్మస్ సందడి మొదలైంది. క్రైస్తవులకు ముఖ్యమైన పండుగైన క్రిస్మస్‌ను ఘనంగా నిర్వ హించేందుకు క్రైస్తవ సోదరులు ఏర్పాట్లు చేసుకుం టున్నారు. ఇదే సమయంలో క్రిస్మస్ పర్వదినాన ప్రార్థనల కోసం ఆయా చర్చిలను ముస్తాబు చేస్తున్నారు. అలాగే ఇళ్లలో ఏర్పాటు చేసుకునేం దుకు క్రిస్మస్ ట్రీలు, క్రిస్మస్ స్టార్‌లు వంటి క్రిస్మస్ సామగ్రి విక్రయాలు జోరందుకున్నాయి.

ముస్తాబవుతున్న ప్రార్థన ఆలయాలు

ఈ నెల 25న క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరిం చుకుని నియోజకవర్గంలోని అన్ని క్రైస్తవ ప్రార్థనా మందిరాలు సుందరంగా ముస్తాబవుతున్నాయి. పట్టణంలోని ఆర్సీఎం చర్చి, సీఎస్ఐ చర్చి, పునీత అంటోని వారి దేవాలయం, బెతెస్థ, హోసన్నా, మార్తోమా, బ్లెస్సింగ్‌చర్చి, గాడ్ మినిస్ట్రీస్ చర్చిలతో పాటు పోరుమామిళ్లలోని ఆర్సీఎం, సీఎస్ఐ, కరి మేలు ప్రార్థనాలయం, పెంతికోస్తు ప్రార్థనా మంది రం, కలసపాడులోని పురాతన పరిశుద్ధ పరిపౌలు పరిపేతురు చర్చిలను సుందరంగా అలంకరిం చారు. ఆయా మందిరాల ముందు భారీ క్రిస్మస్ స్టార్లు, క్రీస్తు పశువుల పాకలో పుట్టిన సందర్భాన్ని తెలిపేలా రూపొందించిన అలంకరణలు ఆక ట్టుకుంటున్నాయి.

జోరుగా క్రిస్మస్ సామగ్రి అమ్మకాలు

క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించుకునేందుకు క్రైస్త వులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇందులో భాగం గా క్రీస్తు జననానికి నిదర్శనమైన క్రిస్మస్ స్టార్‌ల తోపాటు క్రిస్మస్ ట్రీలు, క్రిస్మస్ తాత బొమ్మలు, వెల్‌కమ్ బోర్డులు, విద్యుత్ తోరణాలు, శాంటా క్లాజ్ మాస్కులు వంటి క్రిస్మస్ సామగ్రిలకు గిరాకీ కనిపిస్తోంది. క్రిస్మస్ స్టార్‌లు సైజును బట్టి రూ.100 నుంచి రూ.750ల వరకు ధర పలుకుతున్నాయి. అంతేకాకుండా క్రిస్మస్ సామగ్రి ఆన్‌లైన్ షాపింగ్‌లో కూడా అందుబాటులో ఉండటంతో కొంత మంది క్రైస్తవులు ఆన్‌లైన్ బుకింగ్‌కె మొగ్గుచూపుతున్నారు.

కృష్ణాపురంలో ముందస్తు క్రిస్మస్‌వేడుకలు

మైదుకూరు : మండలంలోని కృష్ణాపురం సీఎస్ఐ చర్చిలో శుక్రవారం రాత్రి ముందస్తు క్రిస్మస్‌వేడుక లను నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ టి.అర్నిష్ రాజ్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దైవ సందేశం అందించారు. వేడుకల్లో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలు మా కుటుంబ సభ్యులు

ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి



అంగన్‌వాడీలతో మాట్లాడుతున్న చిత్తా విజయప్రతాప్‌రెడ్డి

మైదుకూరు : అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి కుటుంబ సభ్యులని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మైదుకూరు పట్టణంలోని రాయల కూడలిలో నిరసన చేస్తున్న అంగన్‌వాడీలతో ఫుడ్ కమిషన్ చైర్మన్ మాట్లాడారు. తమకు సంఘా లతో పనిలేదని అంగన్‌వాడీలు ప్రభుత్వానికి కుటుం బ సభ్యులు లాంటి వారని అన్నారు. వారికి తప్పక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన కొత్తలో అంగ న్‌వాడీలకు జీతాలు పెంచిన విషయాన్ని గుర్తు చేశా రు. నివారం తాను ముఖ్యమంత్రిని కలిసి అంగన్‌వా డీల జీతం పెంచాలని కోరుతానని హామీ ఇచ్చారు.

అంగన్‌వాడీ కార్యకర్తల రాస్తారోకో

ప్రొద్దుటూరు : అంగన్‌వాడీలను ప్రజాప్రతినిధులు అనుచిత వ్యాఖ్యలు చేశారని, అందుకు నిరసనగా శుక్రవారం అంగన్‌వాడీలు రాస్తారోకో నిర్వహిం చారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరా యుడు ఆధ్వర్యంలో వాసవి సర్కిల్‌లో, టీవీఆర్ స్కూల్ సర్కిల్‌లో సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్య నారాయణ ఆధ్వర్యంలో, రిలయన్స్ పెట్రోలు బం కు సర్కిల్ వద్ద సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు రామలక్షుమ్మ, హరి ఆధ్వర్యంలో, రైల్వేగేటు వద్ద మున్సిపల్ యూనియన్ నాయకుడు సాల్మన్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.

అంగన్‌వాడీల మానవహారం

పోరుమామిళ్ల : సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు శుక్రవారం స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో మానవహా రంగా ఏర్పడి, నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మస్తాన్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవి పాల్గొని అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలన్నారు.

సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



చర్చి నిర్మాణానికి ఆర్థిక సహకారం ఇచ్చిన కౌన్సిలర్ ఓబుళరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : ప్రతి ఒక్కరూ ప్రేమించడం, సేవించ డం, క్షమించే లక్షణాలను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. స్థానిక సుబ్బిరెడ్డి కొట్టాలులో పునర్నిర్మించిన సీఎస్ఐ చర్చిని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక స్తోమత ఉన్నవారందరూ ఇతరులకు తమ వం తు సహాయం చేయాలని సూచించారు. మానవ సేవయే లోక కల్యాణమని, బైబిల్‌లోని సారాంశం ఇదేనన్నారు. చర్చిస్లాబ్ నిర్మాణానికి రూ.3.60లక్షలు ఆర్థిక సహాయం చేసిన 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డిని అభినందించారు. సంఘ గురువు రాజ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కౌన్సిలర్ ఓబు ళరెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, అరసం జిల్లా అధ్యక్షుడు నాగులారపు విజయసార థి, కౌన్సిలర్ కమాల్, సంఘ సభ్యులు విజయకు మార్, చంటి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన పెంపొందించుకోవాలి



గ్రంథాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు కల్చరల్ : ఆధ్యాత్మిక చింతన పెంపొం దించుకోవాలని స్వారాజ్య ఆశ్రమ గురువు బ్రహ్మశ్రీ శ్రీరామచైతన్యస్వామి పేర్కొన్నారు. వెం కటేశ్వర్ల పేటలోని శ్రీ స్వారాజ్య ఆశ్రమంలో జ్ఞానస ప్తాహం కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం జగద్గురు వేదాంతం లక్ష్మణార్యులు రచించిన ×దేవుడు¤ అనే గ్రంథం, మాండుక్యోపనిషత్ గ్రంథం మలిముద్రణ చేసి ఆవి ష్కరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గురువులు ఉమాసుదర్శన్, మేఘమాల, రత్నమ్మ, ఆశ్రమ అధ్యక్షుడు వద్ది నరసింహులు, గౌరవ అధ్య క్షుడు అంబటి కృష్ణారెడ్డి, పలు ప్రాంతాల నుంచి లక్ష్మణార్యుల శిష్యులు, భక్తులు పాల్గొన్నారు. కాగా శనివారం గీతాజయంతి, వైకుంఠ ఏకాదశి సంద ర్భంగా గీతా సంపూర్ణ పారాయణం ఉంటుందని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.

ఉద్యాన పంటల పరిశీలన



లింగాలదిన్నెపల్లెలో రైతమునిరెడ్డి పొలంను పరిశీలిస్తున్న సంబటూరు ప్రసాద్ రెడ్డి

బ్రహ్మంగారిమఠం : మండలంలోని లింగాలదిన్నెప ల్లెలో రైతులు సాగుచేస్తున్న ఉద్యాన పంటలను శుక్రవారం రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు సంబ టూరు ప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. భూమిరెడ్డి మునిరెడ్డి సాగు చేస్తున్న పుచ్చకాయల పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భం గా సంబటూరు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు ఆర్బీకేల్లో సిద్ధం గా ఉంచారన్నారు. మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్, మల్లేపల్లె గ్రామ సచివాలయ ఉద్యాన వ్యవ సాయ సంచాలకుపి. సురేంద్రకుమార్‌రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

ప్రొద్దుటూరు కల్చరల్ : వైకుంఠ ఏకాదశి సందర్భం గా పట్టణంలోని శ్రీమహాలక్ష్మి సమేత చెన్నకేశవ స్వామి ఆలయం, బొల్లవరంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు పలు వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో సుందరంగా తీర్చి దిద్దారు. శనివారం వేకువజామున 2 గంటల నుం చి భక్తులు ఉత్తర ద్వారం గుండా మహా విష్ణువును దర్శించేందుకు ఆలయాలకు చేరుకోనున్నారు. భక్తు లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు బారికేడ్లను ఏర్పాట్లు చేశారు. కాగా చెన్నకేశవస్వామి, బొల్లవరం ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో తెల్లవారుజాము 3 గంటలకు ఉత్తరద్వారం ద్వారా స్వామివారి దర్శనం కల్పించ నున్నట్లు ఆలయాల ఈఓ జగన్‌మోహన్‌రెడ్డి తెలి పారు. అలాగే పట్టణంలోని మెయిన్‌బజార్‌లోని రామాలయం, శ్రీకృష్ణాలయం, నరసింహాపురం లోని నరసింహస్వామి ఆలయంతో పాటు పలు వైష్ణవాలయాలలో కూడా ఉత్తర ద్వారం గుండా భక్తులకు స్వామి దర్శనం ఇవ్వనున్నారు.

ముక్కోటి ఏకాదశికి ఆలయాలు ముస్తాబు

పోరుమామిళ్ల : ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోని వైష్ణవ ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే విశేష పూజలు, దేవతామూర్తులకు ప్రత్యేక అలంకారాలు చేయనున్నారు. మండలంలోని కాలు వకట్ట తిరుమలగిరిపై వెలసిన శ్రీ లక్ష్మీదేవి గోదాదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం వైకుంఠ ఏకాదశిని వైభవం గా నిర్వహిస్తామని ధర్మకర్త మోటపోతుల తిరుపా లయ్య, అధ్యక్షులు చాటకొండు సత్యనారాయణ తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి భక్తులకు ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

పదవుల్లో మహిళలకు అధిక ప్రాధాన్యత



ప్రొద్దుటూరు : వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రొద్దుటూరు : సంక్షేమ పథకాల్లో, పదవుల్లో మహిళలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చారని మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి తెలిపారు. శుక్ర వారం 29వ వార్డు 31వ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌ప ర్సన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన మాట మేరకు డ్వాక్రా రుణాలను మాఫీ చేశారని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చార న్నారు. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. సంక్షేమ పథ కాలు పార్టీలకు, కులమతాలకు అతీతంగా అం దరికి అందుతున్నాయన్నారు. సచివాలయం పరిధిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగు రవేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, వార్డు కౌన్సిలర్ మోతుకూరి జయలక్ష్మి, కౌన్సిలర్లు పాతకోట వంశీధర్‌రెడ్డి, కమాల్ బాషా, కోఆప్షన్ మెంబర్ మల్లికార్జున ప్రసాద్ యాదవ్, వార్డు ఇన్‌చార్జి మోతుకూరి బాలకృష్ణ, సచివాలయ కన్వీనర్ గురుమోహన్ రెడ్డి, కుమార్, సచివాలయ సిబ్బంది, వలం టీర్లు పాల్గొన్నారు.

సివిల్ ఎస్ఐగా రైతు బిడ్డ



సుబ్బారెడ్డి

అట్లూరు : మండల పరి ధిలోని కొత్తకోటపాడు గ్రామానికి తాతిరెడ్డి నరసా రెడ్డి కుమారుడు సుబ్బారెడ్డి రాయలసీమ జోన్‌లో 18వ ర్యాంకు సాధించి సివిల్ ఎస్ఐగా సెలక్ట్ అయినట్లు ఆయన తెలిపారు. నర సారెడ్డిది వ్యసాయ కుటుంబం. పెద్దకుమారుడు అయిన సుబ్బారెడ్డి 10వ తరగతి వరకు మెక్కవారిప ల్లి గురుకుల పాఠశాలలో ఇంటర్ ఎస్వీ జూనియర్ కళాశాల తిరుపతి, డిగ్రీ శ్రీకృష్ణదేవరాయ యూనివ ర్శిటీ అనంతపురంలో పూర్తి చేసి రైల్వేలో అసిస్టెంటు టీఎల్ అండ్ ఏసీగా ఉద్యోగం చేస్తూ అక్టోబరులో నిర్వహించిన ఎస్ఐ మెయిన్స్ పరీక్షను మొదటి ప్రయ త్నంలోనే జోన్-4లో 18వ ర్యాంకు సాధించాడు.

పట్టుదలతో సాధించాడు



నరసింహారెడ్డి

కలసపాడు : మండలంలోని కొండపేట గ్రామానికి చెం దిన రైతు బసిరెడ్డి వెంకట రెడ్డి, లక్ష్మీదేవిల కుమారుడు బసిరెడ్డి నరసింహారెడ్డి ఎస్ ఐగా ఎంపికయ్యాడు. ఇటీ వల జరిగిన ఎస్ఐ పరీక్షా ఫలితాల్లో నరసింహారెడ్డి మెరిట్‌లిస్టు జాబితాలో చోటు సాధించాడు. నరసింహారెడ్డి ఎస్ఐగా ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులతోపాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

చాపాడులో పూడిక తీత పనులు

చాపాడు : మండల కేంద్రమైన చాపాడులో శుక్రవారం డ్రైనేజీ కాలువలలో పూడిక తీత పనులు చేపట్టారు. మైదుకూరు-ప్రొద్దుటూరు జాతీయ రహదారికి ఇరు వైపులా ఉన్న కాలువలు అపరిశుభ్రతతో నిండిపో యాయి. దీంతో డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారడంతో స్పందించిన సర్పంచ్ మహబూబ్ బీ జేసీబీ చేత డ్రైనేజీలలోని మరుగును తొలగించారు. కాలువ లలోని పూడి తొలగించడంతో రోడ్డుకిరువైపులా ఉన్న దుకాణాదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గోపవరం : మండలంలోని పి.పి.కుంట సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ చిన్నయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మెయింటెనెన్స్ పనుల కారణంగా సరఫరాలో అంత రాయం ఉంటుందని తెలిపారు. పి.పి.కుంట, గోప వరం పరిధిలోని రైతులు, వినియోగదారులు ఈ అం తరాయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

పాఠశాలకు ప్రింటర్ వితరణ

కాశినాయన : మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమి కోన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ మాధవి, ఆమె కుమారుడు వినయ్‌కుమార్‌రెడ్డిలు రూ.22 వేలు విలువ చేసే స్కానర్ కమ్ ప్రింటర్‌ను పాఠశాల ప్రధానోపా ధ్యాడు రవీంద్రబాబు, ఉపాధ్యాయుడు దాదాపీర్ లకు శుక్రవారం అందజేశారు.

పెన్షనర్లకు ఆరాధ్యుడు నకరా

మైదుకూరు : దేశంలోని పెన్షనర్లందరికీ డీఎస్ నకరా ఆరాధ్యుడని శుక్రవారం స్థానిక ఎన్జీఓ కార్యా లయం ఆవరణలో నిర్వహించిన పెన్షనర్స్ డేలో వక్తలు పేర్కొన్నారు. మండల పెన్షనర్ల సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు, విశ్రాంత ఉపా ధ్యాయుడు సూరే కృష్ణయ్య, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వెంకటసుబ్బయ్య మాట్లా డుతూ పెన్షన్ ఉచితంగా ఇచ్చేది కాదని గతంలో ఉద్యోగులుగా చేసిన సేవలకు ప్రతిఫలమే పెన్షన్ అని సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొన్నట్టు వారు తెలి పారు. అనంతరం 11 మంది సీనియర్ పెన్షనర్లకు సత్కరించారు. కార్యక్రమంలో మండల పెన్షనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాలిమేర ఓబన్న, కార్యదర్శి కల్లాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక ఎన్జీఓ హోంలో శుక్ర వారం సాయంత్రం తాలూకా ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు తాలూకా ఏపీ ఎన్జీఓ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా సచివాలయ ఉద్యోగుల నుంచి నాగార్జునను, మహిళా విభాగం లో కో చైర్మన్‌గా ప్రమీల, కోకన్వీనర్‌గా మేరినాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని ఎన్జీఓ అసోసి యేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎన్జీఓ అసోసియేషన్ తాలూకా అధ్యక్షుడు కేజే రఘురామిరెడ్డి, కార్యదర్శి రామసుబ్బయ్య, కోశా ధికారి ప్రమీల పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ కమిటీ మెంబర్‌గా..

ప్రొద్దుటూరు : గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలోని ప్రొద్దుటూరు రైల్వే స్టేషన్ కన్సల్టేటివ్ కమిటీ మెంబ ర్‌గా పట్టణానికి చెందిన బీజేపీ నాయకుడు భూమి రెడ్డి భాస్కర్‌రెడ్డిని నియమిస్తూ సంబంధిత అధికా రులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తన నియామకానికి సహకరించిన రైల్వే శాఖమంత్రి అశ్వని వైష్ణవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.